


మన
మహేశ్వరం
బిజెపి
శ్రీరాములన్న..
• బిజెపికే ఓటు వేద్దాం - ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.
• మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడదాం...
మహేశ్వరం శాసనసభ నియోజకవర్గం-నమూనా బ్యాలెట్
వ.నెం.
అభ్యర్థి పేరు
ఫోటో
గుర్తు
1
అందెల శ్రీరాములు యాదవ్
2
3
4
5
6
7
8
9
10
S. No.
1
పోలింగ్ తేది:
30-11-2023
సమయం
ఉ: 7-00 గం.ల నుండి
సా: 5-00 గం.ల వరకు
అందెల శ్రీరాములు యాదవ్
మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి
VOTE FOR
BJP
కమలం గుర్తుకే మన ఓటు..

గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం

- మహేశ్వరం గడ్డపైన విజయం సాధిస్తాం
- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్


కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి


అందెల శ్రీరాములు యాదవ్ బీజేపీ అభ్యర్థి

మహేశ్వరం: తెలంగాణ ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది. రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం అసెంబ్లీ స్థానానికి నువ్వా-నేనా అన్నట్లు అభ్యర్థులు తలపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, బీజేపీ నుంచి రెండోసారి అందెల శ్రీరాములు యాదవ్ బరిలో ఉన్నారు. అధికార బీఆర్ఎస్‌పైన ఉన్న వ్యతిరేకత, ప్రజల్లో ఆయా పార్టీలకు ఉన్న ఆధరణతో ఇద్దరు ముందుకెళ్తున్నారు. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో 'సాక్షి'తో ఇరువురు వేరువేరుగా ముచ్చటించారు.

ప్రజల నుంచి స్పందన ఏలా ఉంది?

కేఎల్లార్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ముందు ఉంచుతున్నాం. అడుగడుగున నీరాజనాలు పడుతున్నారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలని కోరుకుంటున్నారు. మళ్లీ కాంగ్రెస్ పాలన వస్తే పేదల బతుకులు మారుతాయని ఆకాంక్షిస్తున్నారు.

అందెల శ్రీరాములు యాదవ్: గ్రామాలు, తండాలు, కాలనీలు, బస్తీలలో యువత బీజేపీకి ఓటేస్తామని హామీ ఇస్తున్నారు. ఎక్కడికెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, మంత్రి సబితారెడ్డి చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు తమకు కలిసోస్తాయి.

కుటుంబ రాజకీయ నేపథ్యమేంటి?

కేఎల్లార్: మాది రాజకీయ కుటుంబం. గతంలో టీడీపీలో క్రియాశీలకంగా పని చేశాను. 2009లో మేడ్చల్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందాను. దివంగత నేత డా.వైఎస్సార్‌ను ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లో పని చేస్తున్నాను. కేఎల్లార్ ట్రస్టు, లీడ్ ఇండియాలో పని చేశా. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కింద పని చేసిన అనుభవం ఉంది.

అందెల: నాకు రాజకీయ నేపథ్యం ఏమీ లేదు. సాధరణ కార్యకర్త నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే స్థాయికి ఎదిగాను. పాల వ్యాపారం చేసే కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చాను. 2018లో బీజేపీ అభ్యర్థిగా మహేశ్వరం నుంచి పోటీ చేసి ఓడిపోయాను. గతం కంటే బీజేపీకి సుమారు 40 వేల వరకు ఓట్లు సాధించాను.

ఎన్నికల్లో మీరిచ్చే హామీలు..?

కేఎల్లార్: ప్రజలు నన్ను గెలిపిస్తే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తా. నియోజకవర్గ ప్రజలకు తుక్కుగూడలో అందుబాటులో ఉండి సేవ చేస్తా. మహేశ్వరాన్ని మరో హైటెక్ సిటీ, కోకాపేట్‌గా మారుస్తా. అవినీతి లేని పాలన అందిస్తాను.

అందెల: నియోజకవర్గ ప్రజలు అవకాశం కల్పిస్తే మహేశ్వరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా. అవినీతి లేని సుభిక్ష, సుపరిపాలన అందిస్తా. ఈ ప్రాంతంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తా. నాణ్యతతో కూడిన విద్య, వైద్యం అందించి, పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తా. కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాను.

మీపైన కూడా ఆరోపణలు, కేసులు ఉన్నాయి? మీ సమాధానం?

కేఎల్లార్: నాపైన చిన్న చిన్న కేసులు తప్పా పెద్ద కేసులు ఏమీ లేవు. అవినీతికి తావులేకుండా నిరంతరం ప్రజల కోసం పని చేస్తా.

అందెల: చిన్న కేసులున్నాయి. గతంలో నాపైన అధికార పార్టీ నేతలు తప్పుడు కేసులు పెట్టించారు. ప్రజల కోసం పోరాడే సమయంలో అధికార పార్టీ నేతలు అక్రమంగా పెట్టిన కేసులు పెద్దవి కావు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతటి త్యాగానికైనా ఉద్యమిస్తా.

మీరు గుర్తించిన సమస్యలు ఏంటి? ఎలా వాటిని పరిష్కరిస్తారు?

కేఎల్లార్: నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా తిరుగుతున్న క్రమంలో అనేక సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ప్రధానంగా పేదలకు ఇళ్ల స్థలాలు లేకపోవడం, అర్హులకు డబుల్ బెడ్ రూమ్స్ అందకపోవడం, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు, పేద రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు దర్శనమిచ్చాయి. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తా. మహేశ్వరంలో హెచ్ఎండీఏ వెంచర్లు, గ్రేటెడ్ కమ్యూనిటీ విల్లాస్‌లు నిర్మాణం చేసి భూములకు విలువ తీసుకొచ్చి కోకాపేట్ మాదిరిగా మారుస్తా.

అందెల: నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా ఇక్కడి సమస్యలు పూర్తిగా తెలుసు. ప్రధానంగా అర్బన్‌లో డ్రైనేజీ, వర్షాలు కురిసినప్పుడు కాలనీలలోకి వరద నీరు వచ్చి మునగడం, రోడ్ల నిర్మాణ సమస్య, ఇరుకు రోడ్లతో పాటు పేదలకు ఇళ్ల స్థలాలు లేకపోవడం వంటి పలు సమస్యలున్నాయి. కేంద్ర ప్రభుత్వ సహాయంతో మరింత అభివృద్ధి చేస్తా. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఒక సమగ్రమైన ప్రణాళికను తయారు చేసుకున్నాను.

మీకు ఓటు ఎందుకు వేయాలి?

కేఎల్లార్: తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు, ఆరు గ్యారెంటీలు అర్హులకు అందుతాయనే భరోసాతో ఓటు వేయాలి. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా.

అందెల: డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే మహేశ్వరాన్ని అభివృద్ధి చేస్తా. కేంద్ర ప్రభుత్వ సహాయంతో మరిన్ని ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తా. అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా.

నేడు పోలింగ్ సామగ్రి పంపిణీ

సీవీఆర్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి

ఇబ్రహీంపట్నం: గురువారం జరిగే శాసనసభ ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మంగళ్‌పల్లి, పోచారం సమీపంలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఉదయం 9గంటల నుంచి ఎన్నికల సామగ్రిని సిబ్బందికి పంపిణీ చేయనున్నారు. ఇందుకోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 3,27,583 మంది ఓటర్లుండగా 343 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 1512 మంది సిబ్బందిని ఎన్నికల నిర్వహణలో పాలుపంచుకోనున్నారు. ఇందుకు సంబంధించిన ఈవీఎం, వీవీప్యాడ్, బ్యాలెట్ బుక్స్, సిరా తదితర ఎన్నికల సామగ్రిని పంపిణీకి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. పోలింగ్‌బూత్‌లకు బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆయా ఎన్నికల సిబ్బంది చేరుకోనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి చెప్పారు. గురువారం పోలింగ్ పూర్తికాగానే ఈవీఎంలను ఇక్కడే భద్రపరచి.. డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

క్లుప్తంగా

వరి పంటను ధ్వంసం చేసిన వరాహాలు


దెబ్బతిన్న వరి పంటను చూపుతున్న రైతు

కందుకూరు: కోతకు వచ్చిన వరి పంటను ఊర పందులు ధ్వంసం చేస్తున్నాయి. సాధారణంగా పొలాలను అడవి పందులు పాడు చేస్తుంటాయి. కందుకూరు గ్రామ సమీపంలో రైతులు సాగు చేసిన వరి పంటపై ఊర పందులు కలియ తిరుగుతూ నాశనం చేస్తున్నాయి. దీంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయమై ఇటీవల రైతులు పీఎస్‌లో సైతం ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి పందులు గ్రామాల్లో, పొలాల వెంట తిరగకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

145 కేసులు నమోదు

ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్

ఆమనగల్లు: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఈనెల 27వ తేదీ వరకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో మొత్తం 143 కేసులు నమోదు చేసినట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్ తెలిపారు. పట్టణంలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం సీఐ విలేకరులతో మాట్లాడారు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలల్లో విస్తృతంగా దాడులు, వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పంపించామన్నారు. ఇప్పటివరకు నాలుగు మండలాలల్లో 143 కేసులు నమోదు చేశామని.. ఇందులో ఆమనగల్లు మండలం -27, మాడ్గుల-32, కడ్తాల-60, తలకొండపల్లిలో 24 కేసులు నమోదు చేశామని వివరించారు. ఒక కారు, నాలుగు బైక్‌లు సీజ్ చేశామని తెలిపారు. రూ.3.66 లక్షల విలువైన మద్యం, రూ.9.10 లక్షల విలువైన కల్లు, సారాయి పట్టుకోవడం జరిగిందని చెప్పారు. రూ.69.50 లక్షల విలువైన బెల్లంపాకం ధ్వంసం చేశామన్నారు. 11 మందిని బైండోవర్ చేయడం జరిగిందని చెప్పారు. ఎన్నికల నియమావళిని ఉల్లఘించి మద్యం విక్రయాలు జరపరాదన్నారు. ఈ నిబంధనలను తూచాతప్పకుండా పాటించాలన్నారు. రాజకీయ నాయకులు, నేతలు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈసీ ఆదేశాల మేరకు 30వ తేదీ వరకు మద్యం షాపులు మూసివేయడం జరుగుతుందని చెప్పారు. ఎక్కడైనా మద్యం విక్రయాలు, పంపిణీ జరిగినట్లు గుర్తిస్తే ప్రజలు సమాచారం ఇవ్వాని సీఐ కోరారు.


ప్రచారంలో కార్పొరేటర్ పవన్‌కుమార్, మహిళలు

సబితారెడ్డికి మద్దతుగా మహిళలు

మీర్‌పేట: బీఆర్ఎస్ అభ్యర్థి సబితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మీర్‌పేట కార్పొరేషన్ 10వ డివిజన్ మహిళలు స్థానిక కార్పొరేటర్ ముద్దా పవన్‌కుమార్‌తో కలిసి మంగళవారం ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో, నియోజకవర్గంలో మంత్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించి ఓటు అభ్యర్థించారు.

బీఎస్పీతోనే పేదలకు మేలు

మహేశ్వరం అభ్యర్థి మనోహర్‌రెడ్డి


బాండ్ పత్రంపై సంతకం చేసి చూపిస్తున్న కొత్త మనోహర్‌రెడ్డి

మీర్‌పేట: గెలిచిన వెంటనే ఐదు హామీలను నెరవేరుస్తానని మహేశ్వరం బీఎస్పీ అభ్యర్థి కొత్త మనోహర్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం కర్మన్‌ఘట్ హనుమాన్ దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాండ్ పత్రంపై సంతకం చేసి దేవాలయం సాక్షిగా ఐదు హామీలను నెరవేరుస్తానన్నారు. నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబానికి 60 గజాల ఇంటి స్థలం, ప్రభుత్వం నిర్మించే డబుల్ బెడ్ ఇళ్లను స్థానికులకు కేటాయించేలా చేస్తానని, నియోజకవర్గంలో లక్ష మందికి ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. మీర్‌పేట, బడ ంగ్‌పేట కార్పొరేషన్లలో అధిక ఇంటి పన్నులను తగ్గిస్తానని, ఎన్టీఆర్‌నగర్ వాసులకు ఇళ్ల పట్టాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.

మీ బిడ్డకు అవకాశం ఇవ్వండి



మహేశ్వరం: బైక్ ర్యాలీలో పాల్గొన్న శ్రీరాములు యాదవ్


మీర్‌పేట: గాయత్రినగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

- బీజేపీ మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్
- స్థానికేతరులకు తగిన బుద్ధి చెప్పాలి
- మండలంలోని గ్రామాల్లో బైక్ ర్యాలీ

మహేశ్వరం: బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఎన్ని కుట్రలు పన్నిన మహేశ్వరంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలు అమ్ముకునే కుటుంబం నుంచి వచ్చిన బీసీ బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. మన్సాన్‌పల్లి, సర్దార్‌నగర్, మంఖాల్ గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్స్‌ను స్థానికులకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఎంఐఎం కార్యకర్తలకు మంత్రి సబితారెడ్డి ఇచ్చారన్నారు. మహేశ్వరాన్ని మరో పాతబస్తీగా మార్చేందుకు మంత్రి చేస్తున్నారన్నారు. దళితబంధు అర్హులకు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి అనుచరులకే ఇచ్చారన్నారు. బంగారు తెలంగాణ చేస్తానన్న సీఎం కేసీఆర్ ఆత్మహత్యల తెలంగాణగా మార్చారన్నారు. మహేశ్వరంలో ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానన్నారు. అవినీతి పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర నాయకులు పాపయ్యగౌడ్, జంగయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి నాయకులు దేవేందర్‌రెడ్డి, యాదీష్, మాధవచారి, సుదర్శన్‌యాదవ్, శ్రావణ్, చంద్రయ్యగౌడ్, యాదయ్యగౌడ్, దేశ్యానాయక్ పాల్గొన్నారు.

బీజేపీతోనే మార్పు సాధ్యం

మీర్‌పేట: మార్పు కోసం ప్రజలంతా బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ఆపార్టీ రంగారెడ్డి జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షుడు కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. మంగళవారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో ఆయన మీర్‌పేట గాయత్రినగర్‌లో ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరడంతో పాటు ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మద్దతుగా మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో ఆపార్టీ నాయకులు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వేచ్ఛగా ఓటేయండి

ఎస్‌హెచ్ఓ శివప్రసాద్

కడ్తాల్: ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కడ్తాల్ ఎస్‌హెచ్ఓ శివప్రసాద్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మిలటరీ, పోలీసు బలగాలతో కలిసి మంగళవారం మండల పరిధిలోని రావిచేడ్, కొండ్రిగానిబోడ్‌తండా, పెద్దారెడ్డి చెరువుతండాలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. 30న పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు. ఎలాంటి గొడవలు జరిగినా, ఎవరైన మద్యం, డబ్బులు పంపిణీ చేసినా నేరుగా తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఎస్ఐ హరిశంకర్‌గౌడ్, మిలటరీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పూలే సేవలు చిరస్మరణీయం

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: జ్యోతిబాపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం కడ్తాల్‌లో బీసీ సంక్షేమ సంఘం, యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతీబాపూలే వర్ధంతిని నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఉన్న పూలే చిత్రపటానికి.. శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు, వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు నివాళులర్పించారు. అణగారినవర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అన్నారు. కులవివక్ష, సామాజిక అసమానతలపై పోరాడిన మహనీయుడు పూలే అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పిప్పల వెంకటేశ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్, ఉప సర్పంచ్ రామకృష్ణ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు.. చందోజీ, వేణుగోపాల్, బీక్యానాయక్, అనిల్, చంద్రశేఖర్, భగీరథ్, భిక్షపతి, రాంచందర్, మహేశ్ తదితరులు ఉన్నారు.






Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.



కారు గుర్తుకే
మన ఓటు
నమస్కారం!
మన మహేశ్వరం నియోజకవర్గ ప్రగతి ప్రస్థానంలో మీ సహకారం మరువలేనిది. గత ఎన్నికల్లో నాపై సంపూర్ణ విశ్వాసం తో నియోజకవర్గ బాధ్యతలను నాకు అప్పగించారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిత్యం కాపాడుకుంటూ.. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఆ ప్రగతి ఫలాలు ఇప్పుడు మీ కళ్లెదుటే ఉన్నాయి... మహేశ్వరం నియోజకవర్గ ప్రతినిధిగా ఇక్కడి ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేశాను.
ఈ అభివృద్ధి ఇలాగే నిరాటంకంగా కొనసాగాలంటే మీ ఆశీర్వాదం నాకు మరోసారి కావాలి. రానున్న ఐదేళ్లు మనందరం కలిసి మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళదాం.
మీ...
పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి
BRS పార్టీ అభ్యర్థి, మహేశ్వరం నియోజకవర్గం
అభివృద్ధి కొనసాగాలంటే...
మళ్ళీ సబితమ్మే రావాలి...
పోలింగ్ తేదీ
30-11-2023
సమయం
ఉదయం 7:00 గంటల నుండి
సాయంత్రం 5:00 గంటల వరకు
క్ర.సం. | అభ్యర్థి పేరు | పార్టీ పేరు | అభ్యర్థి ఫోటో | గుర్తు
3
పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి
PATLOLLA SABITHA INDRA REDDY
پٹلولا سبیتا اندرا ریڈی
భారత రాష్ట్ర సమితి



అభ్యర్థులందరినీ చూడండి - అర్హుడినైతే ఆదరించండి
మన భవిష్యత్తు - మన చేతిలో.
నా లక్ష్యం..
టీచర్లుండే పాఠశాలలు
డాక్టర్లుండే ఆస్పత్రులు
రోడ్లున్న గ్రామాలు
ఉపాధినిచ్చే పరిశ్రమలు
సంతోషంగా రైతులు
సంతృప్తిగా గృహిణులు
మార్పు కావాలి
కాంగ్రెస్ రావాలి
కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి
కాంగ్రెస్ పార్టీ ఎం.ఎల్.ఏ అభ్యర్థి, మహేశ్వరం నియోజకవర్గం
04
కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి
KLR
తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక అవకాశం ఇద్దాం!
చెయ్యి గుర్తుకే ఓటేద్దాం!



పంచభూతల సాక్షిగా 5 హామీలు
మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతి నిరుపేద కుటుంబాలకు
60 గజాల స్థలం ఇస్తానని మీడియా ముఖంగా హామి ఇస్తున్నా
ప్రైవేట్ కంపెనిలో లక్ష ఉద్యోగాలు ఇప్పిస్తానని హామి ఇస్తున్నా,
ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం నిర్మించిన
డబుల్ బెడ్‌రూం స్థానికులకే ఇప్పించే బాధ్యత నాది.
మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపాలిటీలలో ఇంటి టాక్స్ తగ్గించుటకు కృషి
ఎన్టీఆర్ నగర్ వాసులకు పట్టాలు ఇప్పించుటకు కృషి చేస్తాను.
ఏనుగు గుర్తుకే
మన ఓటు
భారతీయ గైర న్యాయిక
एक सौ रुपये
Rs. 100
ONE HUNDRED RUPEES
रु. 100
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ TELANGANA
బహుజన సమాజ్ పార్టీ మెనిఫెస్టో :-
400/- లకే గ్యాస్ సిలిండర్
4,000/- ఫింఛను
అర్హులైన వారికి ఉచిత బస్‌పాస్
పెళ్ళి కానుకలు - 2 లక్షల రూపాయలు
ఉచిత విద్య, వైద్యం
ఎమ్మెల్యే గా వచ్చే జీతం పూర్తిగా
పేదల సంక్షేమానికి వినియోగం
15000/- రైతుబంధు
మహిళలకు 3000/- ప్రతినెల ఆర్థిక సహాయం
ప్రతి పేదవారికి 15 లక్షలు ఆరోగ్య బీమా
with best Compliments from
AMR - ADITYA HOME
కొత్త మనోహర్ రెడ్డి
మహేశ్వరం నియోజకవర్గం
B.S.P. ఎమ్మెల్యే అభ్యర్థి